విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



EL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట బుధవారం 25 జూన్ 2025 పేజీలు : 6 వెల : 2.00


## ఆధునిక గోశాల నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆది శ్రీనివాస్ కోరారు. ఆధునిక గోశాల నిర్మాణం కోసం వేములవాడ సమీపంలోని మరిపెల్లి గ్రామంలో 40 ఎకరాల స్థలం గుర్తించినట్టు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఉన్నారు. కాగా, వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో ఇటీవల పలు కోడెలు మృతిచెందిన విషయం తెలిసిందే.అనారోగ్యం కారణంగా కోడెలు మృతి చెందినట్లు పశు వైద్యాధికారులు నిర్ధారించారు. దీంతో ఈ గోశాలలో ఇప్పటివరకు మృతిచెందిన కోడెల సంఖ్య 31కి చేరింది. ఈ క్రమంలోనే ఆధునిక గోశాల నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి ఆది శ్రీనివాస్ తీసుకొచ్చారు.

## బోనాల పండుగ ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్షా



తెలంగాణ ప్రభుత్వం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లను ముమ్మరం చేసింది. వచ్చే నెల 13న సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయ బోనాల కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించబోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో మంత్రితో పాటు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బొనాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఎంత పెద్ద కార్యక్రమాలు చేపట్టినా.. ప్రజల సహకారం లేకపోతే అవి విజయవంతం కావని అన్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా పాత కేబుళ్ల స్థానంలో కొత్త కేబుళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రత విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యక్రమాలు ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## చాకచక్యంగా దొంగలను పట్టుకున్న పోలీసులు




సికింద్రాబాద్ మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ కేసు లో ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు బయటపడుతున్నాయి. గత వారం తక్కువ రేట్ లో బంగారం ఇప్పిస్తామని వ్యాపారికి వల వేశారు మధ్యవర్తులు. 20 మంది టీం గా ఏర్పడి వ్యాపారిని బురిడీ కొట్టించారు. పక్కా ప్రాణాలీకతో.. తాము ఎస్ ఓ టీ పోలీసులని తక్కువ ధరకేం బంగారం ఇప్పిస్తామని చెప్పారు. దీంతో రూ.50 లక్షలకు పైగా డబ్బును బ్యాగులో పెట్టి అప్పగించాడు వ్యాపారి. కచ్చితంగా బంగారం ఇప్పించాలని చెప్పగా చీప్ ధరలకే బంగారం ఇప్పిస్తామని చెప్పి బ్యాగ్ తీసుకొని వెళ్లిపోయారు.ఇక్కడే మరో ట్విస్ట్ బయపడింది. వ్యాపారి నుంచి తీసుకున్న డబ్బు బ్యాగ్ ను బైక్ పై తీసుకుని వెళ్లింది రాంబాబు టీం. అయితే రాంబాబు ను జేబీఎస్ బస్ స్టాండ్ దగ్గర బైక్ రికవరీ ఏజెంట్లు ఆపారు. బైక్ ఫైనాన్స్ లో ఉంది అంటూ చెకింగ్ చేశారు. బ్యాగ్ లో భారీగా డబ్బు ఉండడం చూసి వారిని బెదిరించి బ్యాగ్ తీసుకొని వెళ్లిపోయారు బైక్ రికవరీ ఏజెంట్స్.అనుకోకుండా వరం ఇచ్చినట్లు వచ్చి పడిన డబ్బును పంచుకుని ఎంచక్కా గోవా వెళ్లిపోయారు. అక్కడ చేయాల్సి ఎంజాయ్ చేస్తూ కావాల్సిన సరదాలు తీర్చుకున్నారు. కానీ ఇక్కడ మరో ట్విస్ట్ ఎదురైంది. వ్యాపారి ఫిర్యాదుతో స్పెషల్ ఆపరేషన్ టీమ్ గోవాలో ఉన్న బైక్ రికవరీ ఏజెంట్లను పట్టుకున్నారు. అక్కడ16 మందిని అరెస్ట్ చేసి రూ.43 లక్షల తోపాటు 59 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.


## కూతురి ప్రేమే వ్యవహారంలో మందలించడంతో తల్లిని హత్య చేసిన ఘటన



జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ ఎల్ బి నగర్ లో సట్ల అంజలి, తన కూతురుతో కలిసి నివాసం ఉంటోంది. బాలిక టెన్త్ క్లాస్ చదువుతోంది. పగిల్ల శివతో బాలికకు పరిచయం అయింది. ఆ పరిచయం ప్రేమగా మారింది. తరచుగా అతడితో మాట్లాడుతున్న గుర్తించిన తల్లి అంజలి కూతుర్ని మందలించింది. అతడ్ని కలవొద్దు అని, ప్రేమ వ్యవహారం లాంటి వాటి జోలికి వెళ్లొద్దని బాగా చదువుకోవాలని కుమార్తెకు సూచించింది. దాంతో ఇక ప్రియుడ్ని కలుస్తానో లేదో, అతడు దూరం అవుతాడని భావించి కన్నతల్లి హత్యకు ప్లాన్ చేసింది.పేగు బంధాన్ని మరిచిన కూతురు తన ప్రియుడు పగిల్ల శివ, అతడి సోదరుడు పగిల్ల యశ్వంత్(18) తో కలి తల్లిని హత్య చేయాలని డిసైడ్ అయింది. సోమవారం అర్ధరాత్రి తన ప్రియుడితో కలిసి తల్లి అంజలి గొంతు నులిమి, ఆపై తలపై కొట్టి హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. బాలికను జీడిమెట్ల పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ప్రేమ వ్యవహారంలో అడ్డు చెబుతుందన్న కారణంగానే తల్లి హత్యకు ప్లాన్ చేసి చంపేసిందని జీడిమెట్ల పోలీసులు తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## లక్కీడ్రా పేరుతో కోట్లలో మోసం




నల్గొండ జిల్లా మిర్యాలగూడలో లక్కీ డ్రా పేరుతో కోట్లలో మోసం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే మిర్యాలగూడకు చెందిన కొమ్ము కోటేశ్వరరావు, కొమ్ము నరేశ్, బచ్చులకూరి శ్రీనివాస్ అనే వ్యక్తులు పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఆర్‌కే ఎంటర్ ప్రైజెస్ పేరుతో 2023 అక్టోబర్‌లో ఆఫీస్‌ను ప్రారంభించారు. 15 నెలల కాలపరిమితికి ప్రతి నెలా రూ. 1000 కడితే నెల నెలా లక్కీ డ్రాలో కార్లు, బైక్‌లు, బంగారం, టీవీ, ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్, సోఫా, బెడ్స్ వంటి బహుమతులు గెలుచుకోవచ్చని ప్రచారం చేశారు.ప్రతి నెల 25న డ్రా తీసి విజేతలకు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. ప్రత్యేకంగా ఏజెంట్లను నియమించుకొని మరీ సభ్యులను చేర్పించుకున్నారు. ఇలా వెయ్యి మంది సభ్యులు ప్రతి నెల రూ. వెయ్యి చొప్పున 15 నెలల పాటు మొత్తం రూ. 1.50 కోట్లు కట్టారు. మొదట కొంత మందికి బహుమతులు ఇచ్చిన నిర్వాహకులు తర్వాత కనిపించకుండా పోయారు.స్కీమ్ కాలపరిమితి జనవరిలోనే ముగిసినా, లక్కీ డ్రా పూర్తై ఆరు నెలలు గడుస్తున్నా బహుమతులు ఇవ్వకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు నిర్వాహకులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం రూ. 3.90 కోట్లు వసూలు చేసినట్లు తెలుస్తోంది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకుల



**–రామాయంపేట...**

**జూన్ 24 (మన వార్త ప్రతినిధి నరేందర్)** రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో 23 మంది లబ్ధిదారులకు ఇందిర మైండ్లు మంజూరయ్యాయి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నేడు ఇంటి నిర్మాణాలకు ముగ్గులు పోయడంతో కాంగ్రెస్ నాయకులు భూమి పూజలు నిర్వహించారు, పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదవారి కోసం ఇందిరమ్మైన్ల నిర్మాణం కోసం ఇంటికి 5 లక్షల రూపాయల కేటాయించి ఇల్లు మంజూరు చేయడం చాలా సంతోషమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు లకు ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ కమిటీ, ఇందిర ఇండ్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి




**–మాజీ జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి...**

**–నార్సింగి జూన్ 24...**

**(మన వార్తా ప్రతినిధి నరేందర్)** నిజమైన పేదవారికి అర్హులైన వారికి కాకుండా ఆర్థికంగా ఉన్న అనర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరగాయని నార్సింగ్ మాజీ జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి ఆరోపించారు, మెదక్ జిల్లా నార్సింగ్ మండలం శేరిపల్లి గ్రామంలో చిన్న శంకరంపేట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజు, నార్సింగ్ మాజీ జెడ్పిటిసి కృష్ణారెడ్డిలు మంగళవారం పర్యటించారు , గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంపికైన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు, గుడిసెలు ఉండి వర్షం పడితే ఇబ్బందులు ఎదుర్కొనే పేదవారి పేర్లు కాకుండా అన్ని రకాలుగా మంచి ఆర్థికంగా ఉన్నవారి పేర్లు సైతం ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంపిక చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నార్సింగ్ మండలం శేరిపల్లి గ్రామంలో అర్హులైన వారికి కాకుండా అనర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం సిగ్గుచేటని వారన్నారు, పూరి గుడిసెలో నివసిస్తూ వర్షం పడితే బిక్కుబిక్కుమని ఉండే పేదవారి పేర్లు కాకుండా అన్ని రకాలుగా ఉన్న వారి పేర్లు ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం మని వారు ప్రశ్నించారు, ఇప్పటికైనా ప్రభుత్వం పేదవారిని ఎంపిక చేసి అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మాజీ జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, చిన్న శంకరంపేట మండలం అధ్యక్షులు రాజు, బిఆరెస్ మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, బిఆరెస్ నాయకులు గొండ స్వామి యాదవ్, ఇండ్ల శ్రీనివాస్, అజయ్ గౌడ్, సిద్ధూ, రాజశేఖర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత వరంగల్ కమిషనరేటే మనందరి లక్ష్యం




**–వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్...**

**హనుమకొండ జూన్ 24(మనవార్త ప్రతినిధి):** డ్రగ్స్ రహిత వరంగల్ పోలీస్ కమిషనరేట్‌గా గుర్తింపు సాధించడమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని డ్రగ్స్ వ్యతిరేకంగా, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్‌పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తుపదార్థాలను ఈ సమాజం నుండి తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కర పౌరుడు భాగస్వాములు కావడంతో పాటు పోలీసులుకు పూర్తి సహకారం అందించాలని. ఈ వారోత్సవారలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం ద్వారా నష్టాలపై ప్రజలకు పోలీసుల వివరించడం జరుగుతోందని. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ప్రవైయిట్ పాఠశాల్లో ఈ డ్రగ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, ర్యాలీలు, డ్రాయింగ్,వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతొందని. ఎవరైన మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 8712584473 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి,సిసిఆర్‌బి ఎసిపి డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గోన్నారు.

## ములుకనూరు ఎరువుల గోదాం ను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జూన్ 24(మన వార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదాం ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం పరిశీలించారు. గోదాంలోని ఎరువుల బస్తాలు, యూరియా బస్తాలు,ఇతర ఎరువులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలు అని అడిగి తెలుసుకున్నారు. ఎరువులకు సంబంధించిన క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్ ఇప్పటివరకు ఈ సీజన్లో ఎంత ఎరువులు అమ్ముడయ్యాయని,ఇంకా ఎంత మొత్తం స్టాక్ ఉందని,నిర్వహణ చేస్తున్న తీరు,గత సంవత్సరంలో ఎరువుల క్రయవిక్రయాలు,ఈ గోదాం నుండి ఎరువులను ఎక్కడెక్కడికి తీసుకెళ్తారని వివరాలను వ్యవసాయ అధికారులతో పాటు గోదాం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్ లో ఎరువుల విక్రయాలు సాఫీగా నిర్వహించాలని,ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, స్థానిక తహసీల్దార్ రాజేష్ తదితర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ తో నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి, మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు



**–వైద్య ఆరోగ్య శాఖ లోని కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి...**

**–మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఎస్పీ తో కలిసి సమీక్షించిన కలెక్టర్...**

**వేములవాడ , జూన్ 24 (మన వార్త ప్రతినిధి నందు రావు)** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎస్పీ మహేష్ బి గీతే , సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో కొంతమంది వస్త్ర పరిశ్రమ కార్మికులు మద్యానికి బానిసై అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నారని, ఇలా జరగకుండా స్థానిక కౌన్సిలర్ ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ను ఆదేశించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లోడ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థులకు , యువతకు, ప్రజలకు ,విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.

## 13వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం



**తూప్రాన్ జూన్ 23(మన వార్త ప్రతినిధి,పి. ఆంజనేయ గౌడ్)** తూప్రాన్ మున్సిపాలిటీ లోని 13 వ వార్డులో తాజా మాజీ ఇంచార్జ్ ఛైర్మన్ నందాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మానాలను చేపట్టాలని ఆయన సూచించారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్త, ప్యాక్స్ వైస్ ఛైర్మన్ దీపక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రాములు, తుమ్మేట శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మామిండ్ల యాదగిరి, తలారి కళావతి, వార్డ్ ఆఫీసర్ కుమార్, మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ జమ్మికుంట పోలీస్ స్టేషన్ తనిఖీ



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి మరియు ఇన్స్పెక్టర్ నిరంజన్ పూల మొక్కను అందించి కమీషనర్‌కు స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డు అందించిన గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ హాజరు ఉన్న సిబ్బంది పరేడ్‌ను పర్యవేక్షించి, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, కేటాయించబడిన రెయిన్‌జాకెట్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన మరియు రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను పోలీస్ కమీషనర్ ప్రారంభించారు. ఈ కెమెరాలన్నీ పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించబడి, 24 గంటలపాటు రికార్డు అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని చోట్ల సీసీ కెమెరాల సంఖ్యను పెంచుతామని జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ వెల్లడించినట్లు కమీషనర్ తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఇన్స్పెక్టర్ రామకృష్ణను పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. వాటికి గల కారణాలను తెలుసుకొని, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణలతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దుద్దిల్ల శ్రీను బాబుకి దక్కిన గౌరవం - విష్ణుదాసు వంశీధర్ రావు



**కమలాపూర్ తెలంగాణ మన వార్త ప్రతినిధి ఎలిమి రాజు ( జూన్ 24 )** తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీను బాబు నూతనంగా టీపీసీసి సెక్రెటరీ గా నియమితులైన సందర్భంగా హన్మకొండ రాంనగర్ భువనేశ్వరి దేవాలయం కి విచ్చేసిన సందర్భంగా మోత్కూరి రాము మరియు విష్ణుదాసు వంశీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దుద్దిళ్ల శ్రీను బాబు ని హుజురాబాద్ నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ విష్ణుదాసు వంశీధర్ రావు మరియు తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మోత్కురి రాము దుద్దిళ్ల శ్రీను బాబు కి సన్మానించడం జరిగింది. అనంతరం నూతనంగా భద్రకాళి ట్రస్ట్ బోర్డ్ మేంబర్ గా నియమితులైన మోత్కురి మయూరి రాముని కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ మాజీ జనరల్ సెక్రటరీ టీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర పీఆర్ఓ విష్ణుదాసు వంశీధర్ రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ శర్మ,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఉదయమర్రి కృష్ణ మూర్తి,జిల్లా మహిళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపాత్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని లక్ష్మ రెడ్డి,52 డివిజన్ అధ్యక్షుడు తడుక సుమాన్ టీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ మహిళ అధ్యక్షురాలు దేవులపల్లి వాణి,దేవులపల్లి హరిహారన్,పండితులు బ్రాహ్మణపల్లి మధు శర్మ,శంకర్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పథకాలు రైతుల జీవితాల్లో ఆనంద సంబరాలు..



**గంభీరావుపేట. జూన్ 24 మన వార్త ప్రతినిధి.**

గంభీరావుపేట మండలంగొరంటాల గ్రామం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో పంట పెట్టుబడి సహాయంలో బాగంగా రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షిరాభిశేఖం చేసి స్వీట్లు పంచుకుని రైతు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు, ముఖ్య అతిథులుగా బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ దొమ్మాట నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు,గత ప్రభుత్వ హాయంలో గుట్టలకు చెట్లకు వెంచర్లకు రోడ్లకు రైతు భరోసా గా కాకుండా కేవలం పంట పండించే ప్రతి గుంటకు రైతు భరోసా వర్తిస్తుందని పేర్కొన్నారు,రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా కేవలం తొమ్మిది రోజుల్లోనే 9 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి రాష్ట్ర రైతులకు పెద్ద ఊరట ను అందించిన ఘనత ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వామే నని సంతోషాన్ని వ్యక్తపరిచారు,రైతుల సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి రైతుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరారు,గత ప్రభుత్వం లో కేసీఆర్ ఏపీకి వెళ్లి చేపల పులుసు తిని తెలంగాణకు రావలసిన నీటి వాటాను ఏపీకి తాకట్టు పెట్టారన్నారు,అలాంటివారు గతాన్ని మరిచి ఈరోజు గోదావరి కృష్ణా జలాల గురించి మాట్లాడడం బి ఆర్ ఎస్ కు సిగ్గుచేటన్నారు,ఇసుక మాఫియాను అడ్డుకున్న యువతను చితకబాది అనేక రకాల పోలీస్ కేసులు పెట్టి అన్ని విధాలుగా హింసించిన నీచమైన చరిత్ర బి ఆర్ ఎస్ పార్టీదేనని అన్నారు, ఇ రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఇ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫ్యాక్స్ డైరెక్టర్లు యువ నాయకులు బీసీ ఎస్సీ మైనార్టీల అద్యక్షులు పార్టీ ఉన్నత అధికారులు పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీ పెద్దలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు, రైతులు మహిళలు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల.. కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు




**శంకరపట్నం:జూన్24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

రైతు భరోసా పథకం కింద 9 రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం 9వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం విశేషమని శంకరపట్నం మాజీ జెడ్పిటిసి, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శంకరపట్నం మండల కేంద్రంలో టీపీసీసీ పిలుపు మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..దేశానికి వెన్నెముక రైతన్న రైతే రాజు అనే నానుడిని నిజం చేస్తూ 9 రోజులలో రూ.9వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నేరుగా రైతుల ఖాతాలో జమ చేసి రైతుల మోహాలలో సంతోషం విరబూయించిన మహా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు.గత ప్రభుత్వాలు పావలా ఇచ్చి రూపాయి ప్రచారం చేసుకున్నారని విమర్శించారు.ఇవాళ ఏ హంగు హార్భాటాలు లేకుండా రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఎక్కడ కూడా గుంట ప్రభుత్వ భూమిని అమ్మకుండా రైతులకు 22వేల కోట్ల రూపాయల రుణమాఫీ అదేవిధంగా 9వేల కోట్ల రూపాయల రైతు భరోసా పేద ప్రజానీకానికి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించే కార్యక్రమం,ప్రతి ఇంటికి గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు అందిస్తున్న రాష్ట్ర సర్కార్ ను అభినందించక తప్పదని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ అన్ని విభాగాల అధ్యక్షులు,వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**శంకరపట్నం:జూన్24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన తడిగొప్పుల సంపత్ ఆర్థిక సమస్యలతో మూడు రోజుల క్రితం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన తెలంగాణ రజక చైతన్య సంఘం జిల్లా అధ్యక్షుడు నాంపెల్లి రాజేందర్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేసి బాధిత కుటుంబానికి చేయూతనందించాడు.ఆయన వెంట బీ,ఆర్,ఎస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్,కాలేసి సమ్మయ్య,భాషవేని రమేష్,గూల్ల ఐలయ్య తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా రేవంతన్న హస్తం మీనేస్తం



**(బూర్గంపాడు /మనవార్త, 23, జూన్ 25)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర క్లస్టర్ రైతు వేదిక నందు రైతు భరోసా కార్యక్రమాన్ని వీక్షిస్తున్న మొరంపల్లిబంజర పరిసర ప్రాంత రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్న రైతులు తొమ్మిది రోజుల్లో 9వేల కోట్లు నిధులను మంజూరు చేసినందుకుగాను బూర్గంపాడు మండల వ్యాప్తంగా పలుచోట్ల రైతులు పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 16 వందల రైతు వేదికలలో ఈ కార్యక్రమాన్ని వీక్షించడం విశేషం. రైతు భరోసాతో రైతన్న హస్తం కలకల్లాడుతొంది తెలంగాణ వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంతన్నకు రైతన్నలు జేజేలు కొడుతున్నారు.

## ఫ్రీ ఇన్‌ఫెర్టిలిటీ క్యాంప్‌నకు స్పందన..



**జమ్మికుంట, జూన్ 24( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో మంగళవారం ఫ్రీ ఇన్‌ఫెర్టిలిటీ క్యాంప్ నిర్వహించారు. సూర్యా ఫెర్టిలిటీ సెంటర్ ఇందిరా ఐవీఎఫ్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఉచిత ఇన్ ఫెర్టిలిటీ, టెస్ట్ ట్యూబ్ బేబీ సంప్రదింపుల శిబిరానికి స్పందన వచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు. సుమారు 50 మంది వరకు వచ్చి ఇన్ ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ భవ్యను కలిసి.. సలహాలు తీసుకున్నారు. పేరెంట్ హుడ్ కోరుకుంటున్న వారికి తగు సలహాలు ఇచ్చినట్టు వైద్యులు వెల్లడించారు. క్యాంప్‌లో గైనకాలజిస్ట్, ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ ముషం ప్రణీత, ఇందిరా ఐవీఎఫ్ ఇన్ ఫెర్టిలిటీ సెంటర్ వారు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు కొండంత అండ -మాజీ ఎఫ్ డి సి ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**తూప్రాన్ జూన్ 24 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)**

తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన మల్లేష్ అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు మల్లేష్ దరఖాస్తు చేసుకున్నాడు. ఆయనకు మంజూరైన 52,500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ మాజీ ఏపీ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి మల్లేష్ కు అందజేశారు. నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిదని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతాప్ రెడ్డి సూచించారు.

## తూప్రాన్ మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా-కమిషనర్ పాతూరు గణేష్ రెడ్డి



**తూప్రాన్ జూన్ 24 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు కమిషనర్ పాతూరు గణేష్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని ఎస్సీ కాలనీలో జరుగుతున్న శానిటేషన్ పనులను మంగళవారం కమీషనర్ పర్యవేక్షించారు. ఒక్క అడుగు మార్పు కోసం అనే నినాదంతో మున్సిపాలిటీలో వంద రోజుల కార్యక్రమాలను నిర్విరాగమంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తడి పొడి చెత్త పై మహిళలకు అవగాహన, మురుగు కాలువల పరిశుభ్రత, వాటర్ క్లోరినేషన్, కాలనీలలో బ్లీచింగ్ వేయడం లాంటి పనులు చురుకుగా కొనసాగుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బందికి ప్రజల సహకారం ఉంటే మరింత ముందుకెళ్లడానికి సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ వంద రోజుల కార్యక్రమానికి చేయూతనందించాలని కమిషనర్ గణేష్ రెడ్డి ఆయా వార్డు ప్రజలను కోరారు.

## అక్రమ ఇసుక, గ్రావెల్ తోలకాలపై రెవెన్యూ, పోలీస్ అధికారులకు వినతిపత్రం అందజేత



**(బూర్గంపాడు /మనవార్త, 24, జూన్, 25)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు తాహసిల్దార్ మరియు ఎస్సై కి ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు వెల్ఫేర్ సొసైటీ (రి. నెం.198/24)తరఫున అక్రమ గ్రావెల్, ఇసుక రవాణా దారులపై చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డొంకనచంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో బూర్గంపాడు మండల పరిధిలోని గోదావరి సమీపంలో పలుచోట్ల అక్రమ ఇసుక రవాణా జరుగుతోంది వాటిలో క్రింద తెలపబడిన ఇరవెండి, మోతే, సారపాక, భాస్కర్ నగర్, రెడ్డిపాలెం, సోంపల్లి, బుడ్డగూడెం, ఉప్పుసాక తదితర ప్రాంతాలలో అక్రమ గ్రావెల్, ఇసుక రవాణా నివారణ చేయాలని కోరారు.జర్నలిస్టు లు అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణా జరుగుతున్న సమయంలో కవరేజ్ కి వెళ్ళిన నేపథ్యంలో అక్రమార్కులు జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తిస్తూ అసభ్యకరంగా మాట్లాడుతూ జర్నలిస్టును చులకన భావంతో చూస్తూ మాటలు జారుతూ ఉన్నారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మట్టి, ఇసుక అక్రమ రవాణా జరిగితే దానిపై తాము సమాచారం అందజేస్తామని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో మధ్యవర్తి దళారులు గట్టిగా చేతివాటం ప్రదర్శిస్తున్నారని అందువల్ల సామాన్యులు నేరుగా అధికారుల్ని కలిసే అవకాశం లేకుండా పోయిందని వారిపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ని కోరారు. ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బుర్గంపాడు అందించిన వినతి పత్రాలపై సానుకూలంగా స్పందించిన ఎస్సై ఈ రాజేష్, తాసిల్దార్ శిరీష తప్పకుండా తాము చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## ఎల్లమ్మ దేవాలయానికి 51000 రూపాయాలు అందజేసిన మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**జూన్ 24 మనవార్త ప్రతినిధి**

మాడుగుల మండలం ఇర్విన్ గ్రామ దేవత ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ 51000/- రూపాయలు ఉప్పల వెంకటేష్ అన్న మిత్రమండలి అధ్యక్షుడు షేక్ టిప్పు సుల్తాన్ అందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి ఉప్పల వెంకటేష్ అని ఆయన ఆదేశాల మేరకు ఈరోజు ఎల్లమ్మ దేవాలయానికి51000 రూపాయలు దేవాలయా కమిటీ వారికి అందించడం జరిగిందని ఆయన అన్నారు. ఈకార్యక్రమములో పగడాల శ్రీశైలం మాజీ ఎంపీటీసీ కొప్పుల వెంకటయ్య ,మాజీ ఎంపీ పబ్బు యాదయ్య, మాజీ సర్పంచ్ రాజమోని జంగయ్య, పగడాల వెంకటేష్, పబ్బు ప్రవీణ్, రాజు, జంగయ్య, నరసింహ, మహేశ్ తధితరులు పాల్గొన్నారు.


## ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు



**-జూన్ 24 మన వార్తా ప్రతినిది...**
**-టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్...**
**-దాడికి గురైన డ్రైవర్‌కు పరామర్శ...**

తమ సిబ్బందిపై దాడులకు పాల్పడితే ఎంతటి వారికైనా చట్టపరమైన చర్యలు తప్పవని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. పోలీస్ శాఖ సహకారంతో బాధ్యులపై రౌడీ షీట్స్ తెరుస్తామని ఆయన స్పష్టం చేశారు.దుండగుల చేతిలో దాడికి గురై తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బండ్లగూడ డిపో డ్రైవర్ విద్యా సాగర్ ను వీసీ సజ్జనర్ సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును ఆయనను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ డ్రైవర్ కు టీజీఎస్ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు.మెహదీపట్నం నుంచి ఎల్బీ నగర్ వెళ్తున్న రూట్ నంబర్ 300 ఆర్డినరీ బస్సు కింద బైక్ పడి ఒక గర్భిణి మృతి చెందారు.రోడ్డు పక్కన ఆగి ఉన్న కారు డోర్ ఒక్కసారిగా తెరవడంతో బైక్ అదుపు తప్పి బస్సు వెనుక టైర్ల కింద పడింది. అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 198 వద్ద ఈ నెల 19న జరిగిందీ ప్రమాదం.ఈ రోడ్డు ప్రమాదంలో ఎలాంటి తప్పు లేకున్నా డ్రైవర్ విద్యా సాగర్ పై కొందరు విచక్షణరహితంగా దాడిచేశారు.అసభ్యపదజాలంతో దూషిస్తూ తీవ్రంగా కొట్టారు. విధులు ముగించుకుని ఇండ్లకు వెళ్తున్న ఆర్టీసీ కానిస్టేబుళ్లు భాస్కర్, ముఫకర్ అలీ లు డ్రైవర్ ను తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.అప్పటికే తీవ్ర గాయలవడంతో అక్కడి నుంచి తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రికి డ్రైవర్ ను తరలించారు.ఈ ప్రమాదంలో తమ డ్రైవర్‌ది ఎలాంటి తప్పులేదని, ప్రజల మధ్య విధులు నిర్వర్తించే టీజీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేయడం బాధాకరమని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు.ఈ ఘటనపై ఆర్టీసీ అధికారుల పిర్యాదు మేరకు దుండగులపై సైబరాబాద్ కమిషనరేట్ అత్తాపూర్ పోలీసులు బీఎన్ఎస్‌లోని 121(1), 126(2), 115(2) 352, 351(2) ) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు.తమ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతిసే, మనోవేదనకు గురిచేసే ఇలాంటి దాడులను యాజమాన్యం ఏమాత్రం సహించబోదని, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర 8వ మహాసభలు...




**-హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర 8వ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య , తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యండి సజ్జనార్ హాజరైయ్యారు.

హైదరాబాద్ లోని బాగ్ లింగపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం రోజు నిర్వహించిన సభలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సమావేశంలో పాల్గొన్ని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆర్టీసీ ఉద్యోగులను ఆత్మీయంగా పనికి ఆలింగనం చేసుకున్న అనంతరం సన్మానించి మెమోంటోలను అందజేసారు. తర్వాత బీసీ ఆర్టీసీ ఉద్యోగుల యొక్క పలు డిమాండ్స్ లకి సంబంధించిన వినతి పత్రాన్ని ఉద్యోగులు బీర్ల అయిలయ్యకు అందిచారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు...



**-చిన్న శంకరంపేట...**
**జూన్ 24 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాల వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి సమావేశాన్ని కాంగ్రెస్ నాయకులు రైతులు వీక్షించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ మాట్లాడుతూ చిన్న శంకరంపేట మండలంలో 16877 మంది రైతులకు గాను 12 కోట్ల 13 లక్షల 66 వేల 624 రూపాయలు రైతు భరోసా రావలసి ఉండగా ఇప్పటివరకు 15, 253 మంది రైతులకు 11 కోట్ల 46 లక్షల ఒక్కవెయ్యి 313 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని మిగతా రూపాయలు కూడా ఈ నెల చివరి వరకు పూర్తిగా రైతుల ఖాతాలో జమ కావడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మాకొద్దు ఈ రోడ్డు డివైడర్లు,సెంట్రల్ లైటింగ్..డివైడర్లు తొలగించి,సైడ్ లైట్స్ వేయండి...



**ఇల్లంతకుంట జూన్ 24 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వంతడుపుల బై పాస్ రోడ్డులో నిర్మించిన రోడ్డు డివైడర్లను తొలగించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.డివైడర్లు నిర్మించటం వల్ల ఎలాంటి ట్రాఫిక్ జామ్ లేకపోగా,వాహనదారులకు ఇబ్బందులే ఎక్కువగా ఉన్నాయి.ఇదివరకు ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాలు సాఫీగా వెళ్లిపోయేవి.కానీ డివైడర్లు నిర్మాణం జరిగిన తర్వాత ట్రాఫిక్ జామ్ అవ్వటంతో పాటు వాహనదారులు ప్రతిరోజు నరకం చూస్తున్నారు.ఇరుకుగా ఉన్న రోడ్ల వలన వాహనదారులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.ముఖ్య విషయం ఏమిటంటే కొందరు వాహనదారులు తమకు ఎదురుగా ఏ వాహనం రావడం లేదు అనే కారణంతో ఇష్టం వచ్చిన రీతిలో విపరీతమైన వేగంతో వాహనాలను నడుపుతున్నారు. ఇంతకుముందు ఎదురుగా ఒక వాహనం వస్తుందంటే ఇంకొక వాహనం మెల్లగా వెళ్లేది. ఇప్పుడు వన్ వే అవ్వడం వల్ల ఎదురుగా ఏ వాహనం లేదు,రావడం లేదు అనే కారణంతో కొందరు వాహనదారులు విపరీతమైన స్పీడుతో వెళ్తున్నారు.దీని వల్ల అప్పుడప్పుడు ప్రమాదాలు కూడా జరిగిన సందర్భాలున్నాయి.వెంటనే మధ్యలో ఉన్న డివైడర్లను తొలగించి,లైట్లను ఇరు ప్రక్కల అమర్చవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.స్మార్ట్ సిటీ అయిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇదివరకే ఉన్న డివైడర్ ను,సెంట్రల్ లైట్స్ ను తొలగించిన సంఘటన అధికారులు,రాజకీయ నాయకులకు తెలియదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసి, అవసరమైన పనులు నిర్మాణాలు చేయకుండా హంగు, ఆర్బాటలతో సెంట్రల్ లైటింగ్ పెట్టి కలర్ లైట్స్ వేస్తె మండలం అభివృద్ధి జరిగినట్టేనా అంటూ దుమ్మెత్తి పోస్తున్నారు.మండల కేంద్రంలో ఓ డిగ్రీ కాలేజి లేదు, ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నా లేనట్టే, ఆ ఆసుపత్రి లో ఏనాడూ సరి అయిన మందులు దొరకవు,డాక్టర్ లు కూడా సమయానికి రారు అని,ఇక డ్రైనేజి వ్యవస్థ నైతే చెప్పనక్కరలేదు,అవసరం లేని చోట వీధి లైట్స్,అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు నిర్మాణం చేయకపోవటం,ప్రజలకు అవసరమైన పనులు వదిలిపెట్టి, కేవలం కమిషన్ కక్కుర్తి కోసం అవసరం లేని నిర్మాణాలు చేపట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నర్సంపేట డివిజన్ లో అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేయాలి




**ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**

వరంగల్ జిల్లా జూన్ 24(మనవార్త ప్రతినిధి): నర్సంపేట డివిజన్ లో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని వరంగల్ డీఈవో కార్యాలయంలో డీఈవో జ్ఞానేశ్వర్ కి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది తరువాత ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ.నర్సంపేట పట్టణ కేంద్రంలోని 25 ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్ ఉంటే అనధికారికంగా 09 ప్రైవేట్ పాఠశాలలు అందులో ముఖ్యంగా గీతాంజలి స్కూల్,డఫోడిల్స్ హై స్కూల్ ,విజ్డమ్ హై స్కూల్, మదర్స్ లాండ్ హై స్కూల్ , కేఎస్ఆర్ శ్రీఅభ్యాస్ హై స్కూల్, ఎస్.పి.ఎస్ హై స్కూల్ తదితరుల స్కూలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టా రాజ్యాంగ వివరిస్తున్న కూడా స్థానికంగా ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా వదిలేయడం సిగ్గుచేటని వారు అన్నారు.నర్సంపేట పట్టణంలో అనధికారికంగా నడపబడుతున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలపై డి ఈ ఓ సమగ్ర విచారణ జరిపించి తక్షణమే వాటిని మూసివేసి,విద్య శాఖను తప్పుదోవ పట్టిస్తున్న ఆ స్కూల్ యాజమాన్యాలపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్.రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి ,ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ జిల్లా నాయకులు పోలబోయిన రాజు,జావాజి శ్రిజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**జూన్ 24 మన వార్త ప్రతినిధి**
తలకొండపల్లి మండలం అంతారం గ్రామంలోఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అసంపూర్తి ఇండ్ల నిర్మాణం లో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన గజ్జల శాంతమ్మ వైఫ్ ఆఫ్ కీర్తిశేషులు రామచంద్రయ్య ఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి వెంకటేష్ తన ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది.గజ్జల శాంతమ్మ కుటుంబ సభ్యులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కల్వకుర్తి తాలూకా గౌడ్ సంఘ మోకురాల అశోక్ గౌడ్, మండల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, కావలి కృష్ణ, ఏదుల శరత్చంద్ర, అంతారం గ్రామం మాజీ సర్పంచ్ రాములు, శ్రీధర్ సేటు పాల్గొన్నారు

## మృతిచెందిన మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి ప్రమాద బీమా



**మల్యాల, జూన్ 24(మన వార్త ప్రతినిధి)**
ఉషోదయ మండల సమైక్య వాయుపుత్ర గ్రామ సంఘంలో శివ సాయి ఎస్ హెచ్ జి లో సభ్యురాలుగా ఉన్న ఆగంతపు రాజకుమారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబానికి 10 లక్షల రూపాయల బీమా సొమ్మును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం అందజేశారు. మృతురాలు తీసుకున్న లోన్ 1.89.202 రూపాయలు కూడా మాఫీ కావడంతో, దానికి సంబంధించిన చెక్కును కూడా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, సీఐ నీలం రవి, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, దార ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి, ముత్యాల రామలింగారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి , మేక లక్ష్మణ్, కట్కం వినయ్ , నాగులపేట సంజీవ్, కొండపత్తిని అనిల్ , నక్క అనిల్, కట్కూరి ప్రశాంత్, వెంకటేష్ బండి రవి, దూడం రామాంజనేయులు , ముదాం మల్లేశం , కిషన్ రెడ్డి , కట్కూరు సురేష్, నరసింహారెడ్డి , కంటే అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట క్షేత్ర పాలకుడైన ఆంజనేయుడికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు...



**-అంజన్నకు సింధూరంతో అలంకారం..నాగవల్లి దలార్చన...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం రోజు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు.ఇట్టి ఆకు పూజలో భక్తులు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## తూప్రాన్ రైతు వేదికలో సంబరాలు



**తూప్రాన్ జూన్ 24 (మన వార్త ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మున్సిపాలిటీలోని రైతు వేదికలో కాంగ్రెస్ నాయకులు, రైతులు రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్రంలో సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతుల పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని వారు కొనియాడారు. ప్రజల సహకారంతో రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఇంచార్జ్ చైర్మన్ నందాల శ్రీనివాస్, తూప్రాన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెర్ల రవీందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ కృష్ణ, జంగం రాములు, దుర్గం నగేష్, ఉమర్, రాములు,మహేష్, బుక్క విజయ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిది...



**-చిన్న శంకరంపేట...**
**జూన్ 24 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారి కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ అన్నారు, చిన్న శంకరంపేట మండలంలోని 12 మంది ఇటీవల ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవడంతో వారికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో మూడు లక్షల ఇరవై వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు, మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన రాజుకు 60 వేల రూపాయల చెక్కును అందజేశారు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను ఇప్పించేందుకు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సమాచార కమిషనర్ ను సన్మానించిన మోరె ప్రభాకర్



**శంకరపట్నం:జూన్ 24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ఇటీవల నూతనంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన హైకోర్టు సీనియర్ అడ్వకేట్ దేశాల భూపాల్ ను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకులు రీసెర్చ్ స్కాలర్, తెలుగుదేశం పార్టీ అడ్ హక్ కమిటీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ హైదరాబాదులోని సమాచార కార్యాలయంలో మంగళవారం కలిసి పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా మోరే ప్రభాకర్ మాట్లాడుతూ..సమాచారం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టే అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై చాలా విషయాలు చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట రాజు,హైకోర్టు అడ్వకేట్ సురేష్ కుమార్ ఉన్నారు.

## రైతు నేస్తం సీఎం వీడియో కాన్ఫిడెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు...



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజీపురం గ్రామ రైతు వేదిక నందు జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలసి రైతు భరోసా కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఆ గ్రామ రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్న రైతులు తొమ్మిది రోజుల్లో 9వేల కోట్లు నిధులను మంజూరు చేసినందుకుగాను భువనగిరి మండల వ్యాప్తంగా పలుచోట్ల రైతులు పాలాభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 16 వందల రైతు వేదికలలో ఈ కార్యక్రమాన్ని వీక్షించడం విశేషం. రైతు భరోసాతో రైతన్న హస్తం కళకళలాడుతుంది. తెలంగాణ వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంతన్నకు రైతన్నలు జేజేలు కొడుతున్నారు. ఈ కార్యక్రమంలో అనాజీపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలను ప్రతి పౌరుడు తరిమేయాలి




**-సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్...**

హనుమకొండ జూన్ 24(మనవార్త ప్రతినిధి):డ్రగ్స్ రహిత వరంగల్ పోలీస్ కమిషనరేట్‌గా గుర్తింపు సాధించడమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్‌పోస్టర్లను సుబేదారి ఇన్స్పెక్టర్ మంగళవారం అవిష్కరించారు.ఈ సందర్బంగా ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్ మాట్లాడుతూ మత్తుపదార్థాలను ఈ సమాజం నుండి తరిమేయడంలో ప్రతి పౌరుడు భాగస్వామ కావడంతో పాటు పోలీసులుకు పూర్తి సహకారం అందించాలని.ఈ వారోత్సవారలను పురస్కరించుకోని సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం ద్వారా నష్టాలపై ప్రజలకు పోలీసులు వివరించడం జరుగుతోందని.ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ప్రవైయిట్ పాఠశాల్లో ఈ డ్రగ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, ర్యాలీలు,డ్రాయింగ్,వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతొందని.ఎవ్వరైన మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 8712585114 ,871-268-5003 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని,సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఇన్స్పెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్‌ఐలు మహేందర్ రెడ్డి మరియు రామారావు,జనార్ధన్లు లు పాల్గోన్నారు.

## ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి




**-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు...**
**ములుగు జూన్ 24 మనవార్త**

ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు.జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, 9 మండలాల్లో ఒక గ్రామం ను పైలెట్ ప్రాజెక్ట్ క్రింద మొదటి విడతలో 754 , రెండవ విడతలో 9 మండలాల్లో 3827 ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరి చేయడం జరిగిందని, ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమైనవని, బెస్మిట్ లెవెల్ వరకు పూర్తి ఐనా 400 ఇండ్ల లబ్ధిదారులకు ఒకొక్క లక్ష చొప్పున ఖాతలో జమచేయడం జరిగిందని తెలిపారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, డి ఎం డి సి ఎస్ ఓ డి రామ్ పతి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు, హౌసింగ్ పిడి సూర్య నారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమాలలో బీజేపీ నాయకులు...



**ఇల్లంతకుంట జూన్ 24 (మన వార్త ప్రతినిధి):**

నరేంద్ర మోడీ ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా (సంకల్పంతో సాకారం)లో భాగంగా మంగళవారం రోజున పోతన్నారం,కందికట్కూర్,వల్లంపట్ల,రహీంఖాన్ పేట,ఇల్లంతకుంట ముస్కాన్ పేట,గాలిపెల్లి శక్తి కేంద్రలలో బీజేపీ నాయకులు రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా అడిచెర్ల రాజు పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలం అయిందని,అలాంటి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ప్రజలకు తెలియజేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయ గౌడ్ , అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి,జిల్లా నాయకురాలు కొలనూరు ముత్తవ్వ మండల నాయకులు గుంటి మహేష్ చిమ్మనగొట్టు శ్రీనివాస్ కర్ల లక్ష్మణ్ జట్టి హరికృష్ణ భూత్ అధ్యక్షులు చక్రాల కార్తీక్ చక్రాల రమేష్ చదువాల శ్రీధర్ తుమ్మనపల్లి కమలాకర్ రావు తాళ్లపల్లి కిషన్ పిల్లి గోపాల్ గుంటి వేణు దూది సుదీర్ బత్తిని ప్రశాంత్ క్రియాశీల సభ్యులు పినికాసి అనిల్ బూత్ కార్యదర్శి భూమల్ల తిరుపతి భూమల్ల ప్రశాంత్ గజ్జల రమేష్ చెక్కిల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం....



**-ఘనంగా వెంకన్న స్వామికి తిరువీధి ఉత్సవ సేవ...**
**-న్వర్ణగిరి మదన వేణుగోపాల స్వామికి నవకలశ వంచామృతాభిషేకాలు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో మంగళవారం రోజు మదన వేణు గోపాలస్వామి వారి జన్మనక్షత్రమైన రోహిణి నక్షత్రం పురస్కరించుకొని మదన వేణుగోపాలస్వామి వారికి నవ కలశ పంచామృత అభిషేకాన్ని ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. ఉభక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. స్వర్ణగిరి క్షేత్రంలో నిత్య అన్నప్రసాద వితరణలో నేడు 3000 మందికి పైగా స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## పెంబర్తి గ్రామంని సందర్శించిన డీసీ రవీందర్



**పిడి సిద్ధార్థ నాయక్ ను సన్మానించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు**

హసన్ పర్తి జూన్24(మనవార్త ప్రతినిధి):హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలో ఇందిరమ్మ పథకం కింద పైలట్ గా ఎంపికైన పెంబర్తిని మంగళవారం జి డబ్ల్యూఎంసి డిప్యూటీ కమీషనర్ గోడిశాల రవీందర్ సందర్శించారు.ఈమేరకు ఇందిరమ్మ పథకం నందు ఇళ్ళకు నిబంధనల మేరకు ముగ్గులు పోయడం,బేస్మిట్, రూమ్,స్లాబ్ లెవెల్ లో వున్నా ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.ఆలాగే ఇళ్ళ నిర్మాణ పనులు,వివిద దశలో విడుదలవుతున్న బిల్లుల వివరాలను లబ్దిదారుల నుండి రవీందర్ అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం జిడబ్ల్యూఎంసి పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభమవుతున్న దృష్ట్యా, ముందస్తుగా ఇళ్ళ నిర్మాణ పనులు పరిశీలించడానికి గ్రామాన్ని సందర్శించానని రవీందర్ తెలిపారు.అనంతరం ఇటీవలే నూతనంగా హనుమకొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సిద్ధార్థ నాయక్ ను శాలువాతో సత్కరించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ లబ్దిదారులు ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు జోరుక పూల,తాళ్లపెళ్ళి రమా రమేష్,గోపాల్,కొయ్యడ సునీల్, సౌరం సుధాకర్,పంచాయతీ కార్యదర్శి పరకాల హేమలత,కారోబార్ చాతల్ల సదానందం,హౌజింగ్ ఏఈ లు నరేందర్ రాజ్,సరిత,ఇందిరమ్మ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...**
**కొడిమ్యాల:జూన్ 24 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పర్యటించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు అప్పారావుపేట గ్రామానికి చెందిన పొన్నం హన్మంతు అలాగే నాచుపల్లి గ్రామానికి చెందిన బొడ్డేలి నాయకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికి రైతు భీమా పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చే ప్రమాద భీమా సహాయం ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ పేపర్లను అందించారు తధానంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లకు సంబందించిన ఇరవై రెండు లక్షలు విలువగల ఇరవై రెండు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు భరోసా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, రైతులు



**హనుమకొండ జూన్ 24(మనవార్త ప్రతినిధి):**రాష్ట్రంలోని రైతులకు వానాకాలం పంటల సాగుకు పెట్టుబడి సాయాన్ని అందజేసిన సందర్భంగా హైదరాబాద్ నుండి రైతన్నకు భరోసా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు రాష్ట్రంలోని రైతు వేదికల నుండి పాల్గొన్న రైతులను ఉద్దేశించి మంగళవారం సాయంత్రం మాట్లాడారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని రైతు వేదిక నుండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొన్నారు.హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతన్నకు భరోసా కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను ఉద్దేశించి చేసిన ప్రసంగాలను ములుకనూరు రైతు వేదిక నుండి రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ వీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను,ములుకనూర్ సహకార సొసైటీ అధ్యక్షుడు అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,స్థానిక తహసీల్దార్ రాజేష్,ఎంపీడీవో వీరేశం,వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పొనగంటి రాజుకు వెడ్డింగ్ ఫోటోగ్రఫీ లో గోల్డ్ మెడల్ ..



**జమ్మికుంట, జూన్ 24( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన పొనగంటి రాజు ఐస్లాండ్ వారు నిర్వహించిన యువర్ ఫోటో వరల్డ్ లో తన ప్రతిభను కనబరచగా గోల్డ్ మెడల్ సాధించారు. ఈ కాంపిటీషన్ లో ప్రపంచవ్యాప్తంగా 18 దేశాల నుండి 550 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొనగా తనకు గోల్డ్ మెడల్ రావడం ఎంతో సంతోషంగా ఉందని రాజు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో తనదైన శైలిలో ఫోటోషూట్స్ చేసి పలు రకాల ఫోటోలను తన కెమెరాలో బంధించి వివిధ దేశాల నుండి ప్రశంస పత్రాలు గోల్డ్ మెడల్ సాధించి జమ్మికుంట పట్టణాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన రాజుకు పలువురు ఫోటోగ్రాఫర్లు,కుటుంబ సభ్యులు,స్నేహితులు, మొత్కులగూడెం ప్రజలు అభినందనలు తెలిపారు.

## జిల్లా అడిషనల్ ఎస్పీ ఇంటలిజెన్స్ గౌస్ బాబా కు సన్మానం..



**హుజురాబాద్, జూన్ 24( మన వార్త ప్రతినిధి):**

కరీంనగర్ జిల్లాలో మహమ్మద్ గౌస్ బాబా ఎస్పై స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ స్థాయికి ప్రమోషన్లు పొంది కరీంనగర్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఎస్పై సీఐ ఏ సి పి స్థాయి నుండి కరీంనగర్ జిల్లాకు ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొందిన మహమ్మద్ గౌస్ బాబాను తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎస్పై స్థాయి నుండి అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్లు పొందిన మహమ్మద్ గౌస్ బాబా నీతి నిజాయితీతో ఎంతో మంచి పేరు గుర్తింపు పొందిన అధికారి మహమ్మద్ గౌస్ బాబా పోలీస్ శాఖలో పని చేస్తూ తను పనిచేసిన ప్రాంతాలలో ఎంతో మందికి న్యాయం చేశారు అక్కడ పనిచేసిన ప్రాంతాలలో ప్రజలు ఎంతో గౌరవం పొందిన వ్యక్తి మహమ్మద్ గౌస్ బాబా తన విధి నిర్వహణలో ఎంతో మంచి పట్టుదల ఉన్న వ్యక్తి కిందిస్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి ఉద్యోగులకు ఎంతో మంచి మర్యాద గౌరవం ఇచ్చి వారి ద్వారా గౌరవం పొందిన వ్యక్తులలో ఒక మహమ్మద్ గౌస్ బాబా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మంథని ప్రాంతంలో హుజురాబాద్ ప్రాంతంలో జగిత్యాల్ ప్రాంతంలో మంచిర్యాలలో ఎసిపిగా పనిచేసే అక్కడి నుండి మళ్ళీ మెట్టుపల్లి ఏసిపిగా పనిచేసినప్పుడు కూడా అక్కడి ప్రజలు ఇప్పటివరకు మహమ్మద్ గౌస్ బాబాను గుర్తిస్తారు ఇంత మంచి అధికారి ఇక్కడ పనిచేసి ఇక్కడ నుండి బదిలీ అవ్వటం చాలా బాధాకరమని ప్రజలు చెప్పుకుంటూ ఉంటారు పేద ప్రజలలో అయిన పని చేసిన ప్రాంతాలలో అక్కడి ప్రజలు ఇప్పటివరకు మొహమ్మద్ గౌస్ బాబాను గుర్తిస్తుంటారు అలాంటి అధికారి ఈరోజు ఎస్పై స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొందినారు అంటే ఎంతో సంతోషమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

## చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి..



**హుజురాబాద్, జూన్ 24( మన వార్త ప్రతినిధి):**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలగోని రాములు (55) ఇటీవల తాడిచెట్టు పైనుంచి కిందపడి తీవ్ర గాయాలకు గురికాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గత మే 24న రాములు గీత వృత్తిలో భాగంగా తాడిచెట్టు పైకేకి కల్లు గీస్తుండగా మోకుజారి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలైన రాములను 108 ద్వారా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం ఆయన పరిస్థితి విషమంగా ఉండటంలో వరంగల్ ఎంజిఎంకు తరలించారు. అక్కడినుండి మళ్లీ మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. రెక్క ఆడితే డొక్కా ఆడని గీత కార్మికుడు అయినా రాములు గౌడ్ మృతితో అతని కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని, భార్య, కూతుళ్లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గీత కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుని కూతురు రిసెప్షన్



**వేములవాడ జూన్ 24 ( మన వార్త ప్రతినిధి)**

**-నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేసిన ప్రముఖులు...**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా చిన్న కుమార్తె వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కరీంనగర్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కీర్తిశేషులు గులాం రబ్బాని కుమారుడైన అఫ్రోజ్ యస్దాని తో లాయక్ పాషా కుమార్తె వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత ఆనవాయితీగా నిర్వహించే రిసెప్షన్ (వలీమా) వేడుకలు సైతం ఘనంగా జరిగాయి. కరీంనగర్ పట్టణంలోని ఐబీఏ గార్డెన్స్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలకు మాజీ శాసనసభ్యులు సుంక రవి శంకర్ , జిల్లా వైద్యాధికారి మహేష్ రావు లతోపాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, జర్నలిస్టులు, వైద్యులు, పోలీసు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. రిసెప్షన్ పార్టీలో పెళ్లి కుమారుడు అఫ్రోచ్ యస్ దాని మహమ్మద్ కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు ముబారక్ తెలిపారు.

## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో మాతేశ్వరి జగదాంబ సరస్వతి 60వ స్మృతి దివస్ కార్యక్రమం



**వేములవాడ జూన్ 24 ( మన వార్త ప్రతినిధి)**

వేములవాడ: వేములవాడ లోని ప్రజాపిత బ్రహ్మకుమారిస్ సెంటర్ లో మాతేశ్వరి జగదాంబ సరస్వతి 60వ స్మృతి దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంకు కరీంనగర్ వేములవాడ మండల పరిధిలోని సమర్పిత బ్రహ్మకుమారి కుమారులు పెద్ద ఎత్తున హాజరుకావడం జరిగింది మాతేశ్వరి జగదాంబ సరస్వతి చేసిన సేవలు స్మరించుకున్నారు విశ్వ సేవలో మాతేశ్వరి జగదాంబ సరస్వతి జ్ఞాన యోగాల సేవల గురించి బి కే రమాదేవి తెలియజేశారు మాతేశ్వరి జగదాంబ సరస్వతి గారిచ్చిన ప్రేరణతో విశ్వవ్యాప్తంగా బ్రహ్మకుమారి సెంటర్లో అనేకమంది తమ జీవితాన్ని అర్పించి ఈశ్వరియ సేవ చేస్తున్నారని బికే రమాదేవి తెలియజేశారు ఈరోజు విశ్వవ్యాప్తంగా మాతేశ్వరి జగదాంబ సరస్వతి స్మృతి దివస్ జరుపుకుంటున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సన్, సింగర్ తేజశ్రీ, కరీంనగర్, వేములవాడ మండలం బ్రహ్మకుమారి కుమారులు పాల్గొన్నారు

## చింతకుంటలో 300 మంది విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులు పంపిణీలి

## ఆద్యగోలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోలి మోహన్ సహకారంతో గొప్ప కార్యక్రమం



**-లికార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్య ప్రమాణాలకు తోడ్పాటు ఫౌండేషన్ సభ్యుడు గోలి దేవయ్య...**

**వేములవాడ జూన్ 24 ( మన వార్త ప్రతినిధి )**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యా ప్రమాణాలను అందించేందుకు ఆద్యగోలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గోలి మోహన్ సహకారంతో ప్రత్యేక కృషి చేస్తుందని ఫౌండేషన్ సభ్యుడు గోలి దేవయ్య అన్నారు. మంగళవారం రోజున కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 300 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేసి ఫౌండేషన్ విద్యార్థులు అధ్యాపకులు గ్రామస్తుల ప్రశంసల వర్షం అందుకుంది. ఈ సందర్భంగా గోలి దేవయ్య మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా గొప్ప కలలు కంటూ, కృషితో అవి నెరవేర్చే ధైర్యం కలిగి ఉండాలి. తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయడానికి చిన్ననాటి నుంచే గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలి" అని సూచించారు. ఈ స్కూల్ బ్యాగుల పంపిణీకి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ గోలి మోహన్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య, మాజీ సర్పంచ్ కోకాపేట రాజేశ్వరి, సత్యనారాయణ, రమాదేవి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఫౌండేషన్ సభ్యుడు రేషన్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా-అవగాహన వారోత్సవాలలో భాగంగా



**-డ్రగ్స్ కి సంబంధించిన నినాదాలు వ్రాత పరీక్ష నిర్వహణ...**

**-విద్యార్థుల చే డ్రగ్స్ కి వ్యతిరేకం గా క్లాపింగ్ వ్యాయామం**

**- వేములవాడ రూరల్ ఎస్ ఐ అంజయ్య....**

**వేములవాడ జూన్ 24 ( మన వార్త ప్రతినిధి కట్కూరి ప్రశాంత్ )**

మాదక ద్రవ్యాలా దుర్వినియోగంఅక్రమ రవాణా- అవగాహన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే గారి ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలం లోని చెక్కపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థుల చే డ్రగ్స్ కి సంబంధించిన స్లొగన్స్ (నినాదాలు ) వ్రాత పరీక్ష నిర్వహించడం జరిగింది అలాగే వారికిచే డ్రగ్స్ కి వ్యతిరేకం గా క్లాపింగ్ వ్యాయామం చేయించటం జరిగింది ఈ సందర్భంగా ఎస్ అంజయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల జరిగే నష్టం గురించి విద్యార్థు లకు అవగాహన కలిగి ఉండాలి అని, గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు చాక్లెట్ లు తీసుకోకూడదు అని ఏదైనా సమాచారం తెలిస్తే 1908 నెంబర్ కి సమాచారం ఇవ్వచ్చు అని తెలిపారు, ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**-డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి...**

**-విద్యార్థుల కదలికలపై అధ్యాపకులు నిఘా ఉంచాలి...**

**-డ్రగ్ అవేర్నెస్ వీక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వేములవాడ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచనలు.....**

**వేములవాడ జూన్ 24 ( మన వార్త ప్రతినిధి)**

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు నిర్వహిస్తున్న డ్రగ్ అవర్నెస్ వీక్ ను పురస్కరించుకొని మంగళవారం వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే గురుకుల విద్యా సంస్థ(బాలురు), మైనార్టీ గురుకుల విద్యా సంస్థ(బాలురు)లో వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులతో మాదకద్రవ్యాల నివారణపై, వాటి వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యకర జీవితానికి స్మోకింగ్ వద్దు, మద్యపానం వద్దు, మాదక ద్రవ్యాలు వద్దు. అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధ్యాపకులకు సూచించారు. పాఠశాలలో ఏమైనా డ్రగ్స్, గంజాయి వంటి ఆనవాళ్ళు కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. సమాజ వినాశనానికి దారి తీసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.